



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 1 డిసెంబర్ 2024 | 8 పేజీలు


# ఖాతాల్లో బోనస్..
# రైతుల్లో ఆనందం..



-మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
-దిగుబడి తగ్గిన బోనస్ తో సంతోషం
- 48 గంటల్లో డబ్బులు జమ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఈ ఏడాది దిగుబడి తగ్గిన ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న వరి ధాన్యానికి రూ 5 వందల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయడంతో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. గతంలో కాకుండా కొనుగోలు కేంద్రాల్లో చిన్నపాటి అవాంతరాలు ఏర్పడిన గింజ కటింగ్ కాకుండా ధాన్యం సేకరణ సజావుగా సాగుతోంది. అధికార యంత్రాంగం




ఈసారి ప్రభుత్వ సూచనతో ప్రత్యేక ప్రణాళికతో కేంద్రాల్లో కొనుగోలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో రైతుల వరి ధాన్యం కాంటాల్లో 41 కిలోల నుండి 45 కిలోల వరకు తూకాలు వేసిన, తూకం వేసిన ధాన్యంలో మిల్లుల వద్ద కటింగ్ పేరిట అన్నదాతలు అరిగోస పడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని అదేవిధంగా రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి క్వింటాలుకు రూ 5 వందల బోనస్ చెల్లిస్తామని చెప్పిన ప్రకారం రైతుల ఖాతాల్లో బోనస్ నాలుగు, ఐదు రోజులలోపు జమ చేస్తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. ప్రభుత్వం జిల్లాలో ఇప్పటికే రుణమాఫీ లో సుమారు రూ 379 కోట్లు మాఫీ చేయగా. వివిధ కారణాల పేరుతో మరికొంత మంది రైతులకు రుణమాఫీ చేసేందుకు కసరత్తు చేస్తుంది. జిల్లాలో సుమారు 72 శాతం రైతులు సన్న వరి ధాన్యం పంట సాగు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బోనస తో పాటు రైతుల ఖాతాల్లో దాన్యం డబ్బులు జమ చేస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2లో

మానేరు వాగుపై..
## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ఉత్తదేనా...!

- అర్ధాంతరంగా నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులు
- తాత్కాలిక మట్టి రోడ్డుతో వాహనదారుల తీవ్ర అవస్థలు
- ఏడాది క్రితం పాత లోలెవెల్ వంతెన కూల్చివేత
- కన్నెత్తి చూడని నాయకులు ఉన్నతాధికారులు

**సూర్య గంభీరావుపేట**

కారణమేదైన మానేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మానేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణం ఉత్తదేనా అని మండల ప్రజలు వాపోతున్నారు.గత సంవత్సరంలో మాజీ మంత్రి కేటీఆర్ గంభీరావుపేట- లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి (మిగతా 2లో)



పల్లె దవాఖానను
## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సూర్య ఎఫెక్ట్

-దమ్మన్నపేటలో పల్లె దవాఖాన ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య గంభీరావుపేట**

పల్లె ధావాఖానా.. నిర్మించారు.వదిలేశారు..! దమ్మన్నపేటలో ప్రారంభానికి నోచుకొని పల్లె దవాఖాన.. భవనం పూర్తయిన అందని వైద్య సేవలు. ఇబ్బందులు పడుతున్న పల్లె ప్రజలు అనే శీర్షిక సూర్య ప్రచురించగా ప్రభుత్వం స్పందించి పల్లె దవాఖానను శనివారం ప్రారంభించారు. పల్లె దవాఖానను (మిగతా 2లో)





డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు
## ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి (మిగతా 2లో)



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల



# ప్రజా పాలన అంటే విద్యార్థులు బలి కావడమేనా

**సూర్య సిరిసిల్ల టౌన్**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల బంద్ లో భాగంగా సిరిసిల్ల పట్టణంలో అక్రమ అరెస్టుల అడ్డంకుల మధ్య ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్,మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతు న్నాయని ఫుడ్ పాయిజన్ వల్ల చాలా మంది విద్యార్థులు అస్వస్థకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతు చనిపోయిన సంఘటనలు జరిగాయ న్నారు. కొమురం భీం జిల్లాలో విద్యార్థి చనిపోయిన సంఘటన కలిచివేసిందని,ఇన్నీ సంఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజాపాలన అంటే విద్యార్థులు బలికావడమేనని మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బందును ఎస్ఎఫ్ఐ, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. బందులో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ అరెస్టు చేసి పాఠశాలలు బంద్ కు అడ్డంకులు సృష్టించారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్ మల్లారపు ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ లు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనియెడల ప్రభుత్వా నికి బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిత్య, జస్వంత్,అమర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా మంద రాజు మాదిగ

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల ఎమ్మార్పేస్ అధ్యక్షులుగా వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన మంద రాజు ఏకగ్రీవంగా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ,జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతిలు ప్రకటనలో తెలిపారు. సామాజిక ఉద్యమాల సూర్యుడు మాన్య మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారంగా శనివారం మండల కేంద్రంలో మండలకేంద్రంలో నూతన నిర్మాణకమిటీకి ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్,జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాదిగ, మండల ఇంచార్జి సావనపెల్లి రాకేశ్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని నియమాకం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా పట్నం మహేందర్ మాదిగ, సావనపెల్లి నాంపెల్లి మాదిగ, కాసుపాక సురేష్ మాదిగ,సంయుక్త కార్యదర్శులుగా మంద అజయ్ మాదిగ, కడకుంట్ల రాజమల్లయ్య మాదిగ,మచ్చ దాసు మాదిగ,ప్రచార కార్యదర్శులుగా కోలాపురం మహేశ్ మాదిగ,కాసుపాక క్రిష్ణకాంత్ మాదిగ,సలహదారులుగా గన్నేరం మల్లయ్య మాదిగ,తడ్కపెల్లి భూమయ్య మాదిగ,పసుల వెంకటి మాదిగలను ఏకగ్రీవమయ్యారు. అనంతరం ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మంద రాజు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తున్న తరుణంలో గ్రామ, గ్రామాన మాదిగలను చైతన్యపరిచి ఏకం చేసి, ఉద్యమాన్ని ఉధృతం చేసి ఎ,బి,సి,డి వర్గీకరణను అమలు చేసేంత వరకు భాగస్వాములను చేస్తూ ఉద్యమానికి వెనకాడబోనని తెలిపారు. తనను ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నీ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు,మాదిగ కుల సంఘ నాయకులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


**సూర్య తంగళ్లపల్లి**



రామన్నపల్లి గ్రామంలో సొల్ల లత, మేడుదుల గంగరాజు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు,బూత్ అధ్యక్షుడు గాదం తిరుపతి యాదవ్,యూత్ అధ్యక్షుడు మందాటి రమేష్, కాంగ్రెస్ నాయకులు పిల్లి ఎల్లయ్య, మందాటి అనిల్,గొర్రె రాజు,జూపల్లి మధు,సోల్ల ఎల్లయ్య,సోల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా పిట్టల భూమేష్ నియామకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర వెనకబడిన కులాల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన ప్రముఖ న్యాయవాది పిట్టల భూమేష్ ముదిరాజ్ ను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా పిట్టల భూమేష్ మాటాడుతూ భవిష్యత్తులో బిసి వర్గాల అభ్యున్నతికి, సంస్థ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## గాన రత్న గాన కోకిల అవార్డులకు ఎంపిక

**సూర్య మంథని**



మంథని పట్టణంలో సర్వ చిన్న బాపు, వనమలై అరుణ దేవిలను గాన రత్న, గాన కోకిల బిరుదులతో అవార్డు ప్రధానం చేసేందుకు ఎంపిక చేసినట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి పేర్కొన్నారు. శనివారం మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఘంటసాల 103వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని ప్రముఖ గాయకులు సర్వ చిన్నబాపు, వనమలై అరుణ దేవి లకు గాన రత్న, గాన కోకిల బిరుదులను ఇస్తూ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు మాచిడి రవితేజ గౌడ్, జవహర్ కుమారి దంపతులు ఘంటసాల జయంతి అవార్డుల పురస్కారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, నారమల్ల కృష్ణలు పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య తంగళ్లపల్లి**



అంకుసాపూర్,ఇందిరా నగర్ గ్రామాల మధ్యలో 36 లక్షలతో బ్రిడ్జి బ్యాలెన్స్ పనులు చేయగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్మన్ వేల్ముల స్వరూప తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్గం గౌడ్,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,జూపల్లి రాజేశ్వరరావు పెద్దూరి తిరుపతి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు ఉప్పట్ల సతీష్‌కు నివాళులర్పించిన దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య మంథని**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంథని మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు శ్రీరంభట్ల సతీష్ కుమార్ మృతదేహానికి శనివారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధ కలిగించిందని, సతీష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. సతీష్ అందరితో కలుపుకోలుగా ఉండేవారని, పార్టీలో చురుకుగా పనిచేసే నాయకుడని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సతీష్ సోదరులు హరీష్, శ్రీనివాస్ లను, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సంతోషి, వారి కుటుంబ సభ్యులను శీను బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీను బాబు వెంట పార్టీ నాయకులు శశిభూషణ్ కాచే, పెంటరి రాజు, మాచిడి రాము, అజీమ్ ఖాన్, సదానందం తదితరులు ఉన్నారు.

## మాజీ వార్డు సభ్యుడు శ్రీపతి రెడ్డి మృతి

**- శ్రీపతి రెడ్డి మృతి బాధాకరమన్న గ్రామస్తులు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ తాజామాజీ వార్డు సభ్యుడు కూతురు శ్రీపతి రెడ్డి(43) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు నవాబుపేట రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ వార్డు సభ్యుడిగా గ్రామ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించారని,అందరితో కలివిడిగా ఉండే శ్రీపతి రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని చెప్పారు. గ్రామ రెడ్డి సంఘం డైరెక్టర్ గా రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతుకృషి చేశారని,శ్రీపతి రెడ్డికి భార్య సౌజన్య,కుమారుడు సీతన్ రెడ్డి(12),కూతురు శ్రీఖ రెడ్డి(10)లు ఉన్నట్లు సంపత్ రెడ్డి తెలిపారు. గ్రామంలో ఎలాంటి కార్యక్రమం ఉన్న సామాజిక సేవకుడిగా ముందుండి అందరిని ప్రోత్సహించేవాడని,యువతను ప్రోత్సహించడంలో శ్రీపతి రెడ్డి ముందుండేవాడని గ్రామ యువకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గ్రామ యువకులను, విద్యార్థులను ప్రోత్సహించేవాడని శ్రీపతి రెడ్డి మృతి బాధాకరమని బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**సూర్య, హుజురాబాద్**



ఇన్నోవేషన్ మారథాన్‌లో పాల్గొని ఎంపికైన 30 మంది విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్ల ప్రధానం జరిగింది. హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల విద్యార్థులు 2024 - 25 సంవత్సరంలో శాస్త్ర సాంకేతిక రంగంలో హెల్త్, వెల్ బీయింగ్ సస్టేనేబుల్ డెవలప్మెంట్ విభాగాలలో ప్రాజెక్టు దరఖాస్తు చేయగా 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు శనివారం ప్రధానోపాధ్యాయురాలు బొరగాల తిరుమల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్స్ ఎం. మాధవి లత, పి. శ్రావణి, ఉపాధ్యాయులు ఆసియా, రోజా రాణి, ఈశ్వర్ రెడ్డి, అర్చన, మారుతి ప్రసాద్, రాములు, జమున రాణి, శోభారాణి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేయండి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ లో గూడ కమలాకర్ మాట్లాడుతూ హైదరాబాదులో జరగబోయే మాలల సింహ గర్జన సభకు ప్రతి ఇంటి నుండి ఒక్కరు రావాలని సభను విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్టే

సూర్య కోరుట్ల రూరల్

ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడం అంటే రాజ్యాంగాన్ని అప హాస్యం చేసినట్టే, స్సీల ఏబిసిడి వర్గీకరణ కోరుతూ గత 30 సంవత్సరాలుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక్క రక్తపు చుక్క కూడా పడ కుండ శాంతియుతంగా చేస్తున్న పోరాటానికి, మన దేశంలోనే అత్యున్న తమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు చెప్పడం ఎంతో ఆనందదాయకమైన విషయం అయినప్పటికి కొంతమంది కావాలని తన యొక్క రాజకీయ పలుకుబడిని ఆస్తులను కాపాడుకోవాలని, దురుద్దేశంతో మాల సోదరు లను రెచ్చగొట్టి తమ పబ్బం కడుక్కోవడానికి మాత్రమేనని గుర్తించుకోవాలన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవిని ఆశిస్తున్న ఒక వ్యక్తి వర్గీకరణ పై విష ప్రయోగం చేస్తున్నాడని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన



తడుపుల అంజయ్య దుయ్యబట్టారు. మాల సోదరుల్లోని మేధావి వర్గం వారు ఎప్పటినుండో ఈ ఎస్సీవర్గీకరణను సమర్థిస్తూ తమ వెంట నడిచారని గుర్తు చేశారు. గౌరవనీ యులు గద్దర్, మేము ఏర్పాటు చేసిన అన్ని సభలో పాల్గొని తన. తన అంతరంగాన్ని బహువటంగానే ప్రకటించడానికి గుర్తు చేశారు.అలాగే ఇప్పుడున్న ఎమ్మెల్సీ. గోరేటి వెంకన్న, కూడా మండలి సభలో తను. సుదీర్ఘంగా ఎస్సీ వర్గీకరణ పై మాట్లాడి పలువురు సభ్యులతో పాటు స్పీకర్ను కూడా ఒప్పించి. వర్గీకరణ ధర్మబద్ధంగానే ఉందని చెప్పారని అన్నారు. దయచేసి ఇప్పటి కైనా మా యొక్క మాల సోదరులు ఈ యొక్క వర్గీకరణ స్వాగతించవలసిన అవసరం ఉందని. ఎవరో ఒకరు వారి స్వార్థం కోసం మిమ్మల్ని మా నుండి వేరు చేయాలని పన్నాగాని గమనించి మాకు మద్దతు పలకవలసిన అవసరం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్వాల నరసయ్య, ముత్తయ్య,మాజీ ఉపసర్పంచ్ బాబురావు, ఎర్ర శంకర్, శనిగరపు రాజయ్య, లంక తుకారాం, బడుగు లక్ష్మణ్, కళ్యాణ్, సుధీర్, లింగంపల్లి అంజయ్య, భూమయ్య సిద్ది గంగాధర్, నర్సింలు, దూలూరి శివరాం, వినోద్, రవి, ముఖినపల్లి గంగ నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా

**- ఏ ఐ ఎస్ ఎఫ్ జగిత్యాల జిల్లా సమితి**

సూర్య జగిత్యాల



విద్య రంగాన్ని విస్మి స్తున్న తెలంగాణ ప్రభుత్వ తీరును నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో శనివారం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బందు విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజ నం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజా న్తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి ఇప్పటికీ విద్య శాఖ మంత్రిని నియమించకుండా ఏ విధంగా విద్యార్థుల మృతులపై సమీక్ష చేస్తారని ఎద్దేవా చేస్తూ జిల్లాలో స్వయానా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైతం సింగరావుపేట్ గురుకుల పాఠాలల్లో తనిఖీలు నిర్వహించారు. తప్పు ఒప్పులను ఆహార నాణ్యతను పరీక్షించి ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థుల మృతుల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియో ప్రకటించి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు నితిన్ మచ్చ, మంద రాకేష్, వేణు, నరేష్, ప్రణయ్, అరుణ్, అశు సోహేల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**- జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్**

సూర్య జగిత్యాల



లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పిసిపి ఎన్ డి టి యాక్ట్ 1994 కింద నమోదైన ఆసుపత్రులకు కొత్తగా నమోదు చేసుకున్న ఆరు కేంద్రా లకు రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకు న్న 12 ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ శనివారమ్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం ఎవరైనా పుట్టబోయే శిశువు ఆడ ,మగా అని నిర్ధారణ చేసినట్లయితే వారికి జైలు శిక్షతోపాటు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సెంటర్లో నిర్వహించే స్కానింగ్ వివరాలకు సంబంధించిన ఫారం ఎఫ్ నెలవారి రిపోర్టును ఆన్లై న్లో నమోదు చేసి, ప్రతి నెల 5 తేదీ లోపల జిల్లా వైద్యాధికారి కార్యాలయం లో సమర్పించాలని ఆదేశించారు. ఫారం ఎఫ్ స్కానింగ్ చేసిన రిజిస్టర్ లను ఐదు సంవత్సరాల వరకు నిల్వ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫ సర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ ,పి సి పి ఎన్ డి ఇన్చార్జ్ డెమో కటుకం భూమే శ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

సూర్య బీర్పూర్



బీర్పూర్ మండలంలోని రంగసాగర్ కండ్లపల్లి ఇందిరానగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు సతీష్ తండ్రి, అజ్మీర రమేష్ తండ్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, కొల్వాయి సింగిల్ విండో చేర్మెన్ నవీన్ రావు, బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్, సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ జితేందర్ యాదవ్, శేఖర్, జోగి రెడ్డి, భూమరావు, శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంటరానితరం చట్టరీత్యా నేరం

**- ఎంపీఓ మహేందర్**

సూర్య పెగడపల్లి



సమాజంలో అంటరానితనం చట్టరీత్యా నేరమని పెగడపల్లి ఎంపీ ఓ మహేందర్ అన్నారు. మండలంలోని బతిక పల్లి గ్రామంలో శనివారం పౌరహ క్కుల దినోత్సవం నిర్వహించా రు. ఈ సందర్భంగా నిర్వహిం చిన సమావేశంలో ఎంపీ ఓ మహేందర్ ఆర్ ఐ జమునలు మాట్లాడుతూ సమాజంలో పౌరులంతా సమానమేనని అంటరానితనం నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సమాజంలోని పౌరు లందరూ తమ హక్కులను పొందాలని, ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంబే ద్కర్కు పూలమాలలు వేసి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఎలగొండ కృష్ణ హరి తుమ్మల లచ్చయ్య, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, పిసి ఎల్లయ్య, సుధీర్, బొమ్మెళ్ల శంకరయ్య, చింతకుంట్ల శ్రీనివాస్, బొమ్మల నరేష్, సుంకే లచ్చయ్య, సుంకే రాజయ్య, నిమ్మ రాజయ్య, పొనగంటి రాజయ్య, సుంకేదుర్గ ప్రసాద్, బొమ్మన మహేష్, కోడిపెల్లి నారాయణ, తుమ్మల రాజయ్య, బెక్కం మల్లేశం, అంజయ్య, కాంతయ్య, తుళ్ల ప్రశాంత్, ఉప్పులేటి ప్రశాంత్, మద్దెల సంజీవ్, పద్మారావు పాల్గొన్నారు.

## జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

సూర్య బీర్పూర్



జగిత్యాల నియోజకవర్గ అభి వృద్ధి ధ్యేయంగా పనిచేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. శనివారం బీర్పూర్ మండలం కొలువా యి గ్రామంలో మండలానికి చెందిన 35 మంది లబ్ధిదా రులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 7 లక్షల 75వేల రూపా యల విలువగల చెక్కులను,26 మంది ఆడబిడ్డల కు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 26లక్షల 3వేలరూపాయల చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు,అధికారులు, నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్ర మంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,ఎమ్మార్వో ముంతాజుద్దీన్, ఎంపీడీవో లచ్చాలు, నాయ కులు నారపాక రమేష్, మహి పాల్ రెడ్డి,మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో మధ్యాహ్న భోజనం

సూర్య మల్లాపూర్



మండలంలోని వాల్గొం డా గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు. పాఠ శాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించి మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తు న్నారా అన్ని వసతులు కల్పిస్తున్నారా అని తెలుసుకుని విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనం చేసారు. అనంతరం ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేసి నట్లు తెలిపారు.

## జగిత్యాల అర్బన్ గురుకుల పాఠశాలను వసతులు ఉన్న మరో చోటుకి తరలించాలి

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

సూర్య జగిత్యాల



జగిత్యాల అర్బన్ గురుకుల పాఠశాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి, విద్యా ర్థులతో మాట్లాడారు. హాస్టల్లో వసతుల పై ఆరా తీశారు. వంటశాలను పరిశీలించారు. నిత్యం పెట్టే మెనూ లో వడ్డించే ఆహార పదార్థాలపై ఆరా తీశారు. నిరుపేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అర్బన్ గురుకుల పాఠశాలకు పర్మనెంట్ వసతి గృహం ఏర్పాటు చేయకపోవడంతో విద్యా ర్థులు ఇబ్బంది పడుతున్నా రు. కనీస వసతులు మూత్ర శాలలు, కిచెన్, తరగతి గదుల కొరత ఉన్నది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇతర పాఠశాలకు తరలి వెళ్తున్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అర్బన్ గురుకుల పాఠశాలను మరో చోటుకి తరలించేలా కృషి చేస్తామన్నారు. మౌలిక వసతుల కొరతతో ఇబ్బంది పడుతున్నా అర్బన్ గురుకుల పాఠశా లను ఎస్టీ హాస్టల్ లో గతంలో ఉన్న ఎస్సీ కార్యాలయ భవనంలోకి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను తరలించే అవకాశాన్ని పరి శీలించడంతో పాటు జగిత్యాల అర్బన్ మండలంలోని గోపాల్ రావు పేటలో ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఈ పాఠశాల లోకి తరలించే అవకాశం పరిశీలించాలి. అర్బన్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి అన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన గెజిటెడ్ ఆఫీసర్స్

సూర్య జగిత్యాల



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మె ల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్లో శనివారం జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘ నూతన కార్యవర్గం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు కందుకూరి రవిబాబు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ బద్దం రాజేం దర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయేందర్,లావణ్య, అత్తినేని శ్రీనివాస్, సలీం, రచన, అశోక్ రాజు, విజయేందర్ రావు తదితరులు ఉన్నారు.

# డిసెంబర్ 4 న రాష్ట్ర ముఖ్యమంత్రితో ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

## - పెద్దపల్లి లో సి.ఎం.సభా ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

ఈనెల 4 వ తేదీన పెద్ద పల్లిలో నిర్వహించే యువ శక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై దాదాపు 9000 మందికి ఉద్యోగ నియామకపత్రాలను అందచేస్తారని రాష్ట్ర పరిశ్రమలు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పెద్ద పల్లిలో 4 వ తేదీన తలపెట్టిన ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హెూమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, సందీప్ సుల్తానియా, క్రిస్టినా చోంగ్తు, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, సి.ఎంఓ అధికారి వేముల శ్రీనివాసులు, సమాచార శాఖ



ప్రత్యేక కమీషనర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా పెద్ద పల్లి జిల్లా కేంద్రంలో యువత కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్ 4 లో ఎంపికైన 8143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు. ఈ సభలోనే స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యం అయ్యే 7 ఏజెన్సీలతో ఒప్పంద పత్రాలను సంతకం చేయడం జరుగుతుందని, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ప్రారంభోత్సవం, సి.ఎం కప్ ప్రారంభం లతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని వెల్లడించారు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలియచేసే దాదాపు 40 స్టాళ్లను ఈ సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే, వరంగల్, మహబూబ్ నగర్ లో మాదిరిగానే పెద్దపల్లి సభకు విస్తృత ఏర్పాట్లను చేయాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

## నేడు మాలల సింహ గర్జన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ పరడే గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల సంఘం నాయకులు కోరారు. పెద్దపల్లిలో శనివారం సింహాగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. సింహగర్జన సభకు ప్రతి మాలలు ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు రాష్ట్రంలోని మాలలను ఐక్యం చేసి సభకు తరలి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్,కరీంనగర్ జిల్లా ఇంఛార్జి నల్లాల కనకరాజు, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దాసరి దశరథం నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా 150 బస్సుల ద్వారా మాలలను తరలిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకల రమేష్, సుదమల్ల అమ్రేష్, కారంగుల రమేష్, పెద్దపల్లి జిల్లా మాల సంఘం అధ్యక్షులు పోతుల వెంకటేష్, ఉపాధ్యక్షులు మద్దెల శీను, మద్దెల రాజయ్య, తదితులు పాల్గొన్నారు.

## కాలనీవాసులు సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలి

**- కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ఎండి వకీల్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని ఆయా గ్రామాల ఎస్సీ కాలనీ వాసులు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ఎండి వకీల్ అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్ద రాతుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని తాహసిల్దార్ ఎండి వకీల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎండి వకీల్ పాల్గొని ఎస్సీ కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకు రావాలన్నారు. గ్రామాల్లో కులాల మధ్య తారతమ్యం చూపరాదని, రెండు గ్లాసుల ధోరణిని విడనాడాలని, ఆలయాల్లో ప్రవేశాన్ని అడ్డుకోకూడదన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, ఎంపీఓ సుదాటి గోవర్ధన్, ఎంఈఓ సిరిమల్లె మల్లేష్, ఆర్ ఐ ఎండి అజీమ్, పౌర హక్కుల దినోత్సవ ప్రత్యేక అధికారి రాజశేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు, కార్యాలయ సిబ్బంది స్థానిక నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులకు ఎడిట్ ఆప్షన్ కల్పించాలి

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి**

**సూర్య మంథని**



సకల జనులహితం ప్రగతిపథం ప్రజా ప్రభుత్వం, పేరిట కాంగ్రెస్ రేవంత్ సర్కార్ ఎంతో ఆర్భాటంగా సకల జనుల సర్వే నిర్వహించిన తదుపరి చాలా మంది ప్రజలు ఏవైతే అర్హత ఉండి ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్జీ చేసుకుని ఉన్నారో, డాటా ఎంట్రీలో జరిగిన తప్పిదాల మూలంగా మరియు సిబ్బంది చేసిన పొరపాటుల మూలంగా ఎంతో మంది నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అనర్హులని ఆయా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సిబ్బంది చెబుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలంటే త్వరితగతిన ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన వెబ్ సైట్ ని పునరుద్ధరించి ఎడిట్ ఆప్షన్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంపై మంత్రి శ్రీధర్ బాబు తగిన రీతిలో ఆలోచన చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలని పోతరవేని క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## జాతీయ స్థాయి పోటీలకు గాయత్రి విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



డిసెంబర్ 6,7,8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని సునామ్‌లో జరిగే జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు పెద్దపల్లి లోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు అల్లెంకి మహాలక్ష్మి, కర్ర రుహిక, భూక్యా గీతిక,పెద్ది వెంకట్ మాధవ్, ఎనిమిదవ తరగతికి చెందిన అచ్చ లాస్య ప్రియ,భూక్యా నందిని లు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులను, క్రీడలలో విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రోత్సహిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ను పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, పిఇటి స్రవంతి,రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## టీజి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టీజి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కుష్రోష ఖాన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కరీంనగర్ జోనల్ ఆఫీస్ లో టీజీఎస్ ఆర్టీసీఎస్సీ ఎస్టీ వెల్ఫేషన్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సత్కరించినారు.ప్రాంతీయ కార్యదర్శి దొంత రాజయ్య రీజనల్ అధ్యక్షులు లచ్చిరాం నాయక్ ఏఎస్ఐ లక్పతి నాయక్ ,బీసీ లలిత, ఏం రామ నరసయ్య, ది బాలయ్య, ఎడిసి ఎల్ ప్రకాష్ గారు రీజినల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన దళితుడు కట్కూరి సందీప్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, ఇరుగురాల సంతోష్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పరపు సురేష్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దపల్లి పట్టణంలో నివాసముంటున్న కట్కూరి సందీప్ ఇంటిపై గుండారం గ్రామానికి చెందిన ముగ్గురు ముదిరాజ్ కులానికి చెందిన వారు దాడి చేసి సందీప్ ను తీవ్రంగా గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుల దాడితో బాధితుడికి ముక్కుకు తీవ్రంగా గాయం అయ్యిందని అన్నారు. దళితులపై దాడులు జరగకుండా నిందితులపై కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసులను కోరారు. విలేకరుల సమావేశంలో చిలుక ఆనంద్, బాధితుడు కట్కూరి సందీప్, బొంకూరి రాజమల్లు, నూర్ బినా, గౌరమ్మ, మమత, చిలకమ్మ, అరికిల్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోతికి దహన సంస్కారాలు నిర్వహించిన యువకుడు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని సుల్తా నాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదంలో ఒక కోతి లారీ కిందపడి మృతి చెందింది. తమ గుంపులోని స్నేహితురా లైన కోతి మృతి చెందడంతో మిగతా కోతులంతా గుంపుగా చేరి మృతి చెందిన కోతి పక్కన కూర్చుని ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు గురిచేశాయి. అక్కడే మెకానిజం చేస్తూ జీవనోపాధి గడుపుతున్న కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామానికి చెందిన బండారి సంపత్ అనే యువకుడు స్పందించి జెసిబి తెప్పించి సొంత ఖర్చులతో మృతి చెందిన కోతిని పూడ్చి వేసి దాహన సంస్కారాలు నిర్వహించాడు. ఈ సందర్భంగా పలువురు బండారి సంపత్ ను అభినందించారు.

## విద్యార్థి సంఘాల బంద్ ప్రశాంతం

**సూర్య, హుజురాబాద్**




ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్షాల విద్యార్థి సంఘాల బంద్ హుజురాబాద్ పట్టణంలో శనివారం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం కోసం ప్రభుత్వం పంపించే బియ్యం నాణ్యత లేకపోవడం వల్లనే ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్నాయని అన్నారు. తప్పు ప్రభుత్వాన్ని అయినప్పటికీ ఉపాధ్యాయులను వంట వాళ్లను మందలిస్తే ఏం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కోసం పంపించే బియ్యం నాణ్యత ఉంటే ఎలాంటి సమస్యలు రావని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు డబ్బులు చెల్లించాలని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైనది అన్నారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం దారుణమని అందువల్లనే విద్యాశాఖ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో జరుగుతున్న దారుణాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున వామపక్ష విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు గజ్జేల సందీప్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపేల్లి రోహిత్, మండల నాయకులు రాహుల్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నితిశ్, వంశీ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధమైన బిజెపి

## - డిసెంబర్ 2 నుండి ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు
## - కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గ నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని బిజెపి ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి నాయకులు తెలిపారు. శనివారం రోజున కరీంనగర్, మానకొండూరు నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశాలు ఆయా నియోజకవర్గ కేంద్రాలలో జరిగాయి. మానకొండూరు నియోజకవర్గం సమావేశానికి హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి లు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి హాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల



శ్రీనివాస్ లు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో, 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వచ్చిందన్నారు. అధికారం లోకి వచ్చి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా పూర్తి చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం, వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి డిసెంబర్ 2 నుండి పోరుబాటకు సిద్ధమవుతుందని తెలిపారు. అందులో భాగంగా రెండవ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా వాహన ర్యాలీలు నిర్వహించి, అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు చేపట్టినట్లు తెలిపారు. మానకొండూరు బహిరంగ సభ డిసెంబర్ ఐదో తారీఖున ఉంటుందని చెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి, ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, మండల అధ్యక్షులు, కొలిపాక రాజు, శంకర్, అనిల్, గడ్డం అరుణ్, తిరుపతి రెడ్డి, సోన్నాకుల శీను, తిరుపతి, కరీంనగర్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు క్రిరమేష్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు, జిల్లా అధికార ప్రతినిధులు సిద్ధి సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, బల్బీర్ సింగ్, అవదుర్తి శ్రీనివాస్, రతన్, నరహరి లక్ష్మారెడ్డి, అనిల్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నుంచి 9 వరకు ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 1న విద్యా శాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండవ దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల విద్యార్థులకు స్వీట్ల పంపిణీ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సీఎం కప్ పేరిట క్రీడ పోటీలు నిర్వహణ ఉంటుందని అన్నారు. డిసెంబర్ 2న 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కళాశాలలను, 213 నూతన అంబులెన్స్ , 33 ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ లు ప్రారంభిస్తారని అన్నారు. డిసెంబర్ 3న హైదరాబాదులో నిర్మించిన అరంఘర్ నుంచి జూ పార్క్ ఫ్లై ఓవర్, 485 ఎం.ఎల్.డి సామర్థ్యం గల 6 ఎస్టిపి, 150 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులు, 17 కోట్లతో చేపట్టిన వర్షపు నీరు నిల్వ స్ట్రక్చర్స్ ప్రారంభిస్తారని, అదే సమయంలో కేబీఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్



ఫ్లైఓవర్ పనులు, 5942 కోట్లతో చేపట్టే హెచ్.సి.ఐ.టి.ఐ పనులు, 586 కోట్లతో చేపట్టే ఎస్.ఎన్.డి.పి పనులు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణ చేయడం, మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్, పిపిఈ పంపిణీ, అమృత పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 4న హైదరాబాదులో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోనా నెక్ శంకుస్థాపన, వర్చువల్ సఫారీ థీం పార్క్, వృక్ష పరిచయ క్షేత్రం ప్రారంభిస్తారని, అదే రోజు సాయంత్రం పెద్దపల్లి జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి 9007 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ 5న హైదరాబాద్ మాదాపూర్ లో మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం విజయాల పై శివశక్తి మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 6న ఈ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు. డిసెంబర్ 7న స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, విద్యుత్ శాఖకు నూతన ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనాలు ప్రారంభిస్తామని అన్నారు. డిసెంబర్ 8న ఏఐ నగరానికి శంకుస్థాపన, 7 నూతన ఏఐ ఇన్నిసేటివ్, 130 నూతన పౌర సర్వీసులు, కమలాపురం ఫ్యాక్టరీ పునరుద్ధరణ మొదలగు 15 పరిశ్రమలతో ఎమ్ఓయూలు, స్పోర్ట్ యూనివర్సిటీ కు శంకుస్థాపన ఉంటుందని, డిసెంబర్ 9న హైదరాబాద్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని లక్ష మంది మహిళల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజా పాలన ప్రజా దినోత్సవ కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆకట్టుకున్న రైతు పండగ కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గొడిశేలపేట క్లస్టర్లో రైతువేదికలో నిర్వహించిన రైతు పండగ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ నుండి లైవ్ ద్వారా మాట్లాడటం జరిగింది,రైతుల సంక్షేమం కోసం నూతన చర్యలను ప్రవేశపెడుతూ, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఈ రైతు పండుగ నిర్వహణ జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, మౌనిక, అలేఖ్యలు అలాగే, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పి ఏ సి ఎస్ చైర్మన్ గూడ రాం రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు పోలోజు శ్రీను, డ్యావ మహిపాల్ రెడ్డి , వివిధ గ్రామాలనుండి రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుల వివక్ష లేని సమాజమే భారత రాజ్యాంగ లక్ష్యం

## - తహసీల్దార్ నవీన్ కుమార్

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండలం గుమ్లాపూర్లో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించగా ముఖ్య అతిథిగా తహసిల్దార్ నవీన్ కుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూర్ మహేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దేశంలోని భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిందని, ఎలాంటి వివక్ష లేకుండా మానవులందరూ సమానమేనని రాజ్యాంగం లక్ష్యం అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకోని అందరూ చదువుకోవాలని సూచించారు.భూ సమస్యలు ఉంటే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన మునిగాల రాజేందర్,తాజా మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, ఆర్ ఐ మోహన్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి అభినవ్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కోలపురి అంజయ్య, లింగాల శంకర్, కోలపురి హనుమంతు, కార్తీక్ కోలపురి చంద్రయ్య,పెద్దల్లి ప్రశాంత్, గజ్జల నర్సింగం, చందు, మల్లయ్య, రమేష్,గజ్జల శ్రీనివాస్, అంజయ్య,కర్ర కాంతం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వాసికి డాక్టరేట్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణానికి చెందిన బొద్దున జమున పీ.హెచ్.డీ పట్టాను అందుకొన్నారు. గణితంలో పి.హెచ్.డి తీసిస్ లో భాగంగా బయో కన్వర్షన్ ఇన్ పోరస్ స్క్వేర్ క్యావిటీ కంటైన్ గ్రయో టాపిక్ మైక్రో ఆర్గనైజిమ్ అండ్ నానో ఫ్లూయడ్ అనే అంశంలో పరిశోధనలను పూర్తి చేశారు. కే. ఎల్ యూనివర్సిటీ పూర్తి చేసిన తీసిస్ తో శనివారం మాజీ రాష్ట్ర పతి రామ్ నాథ్ కోవిధ్, అసోసియేట్ వైస్ ఛాన్సలర్ జి. పార్థసారథి చేతుల మీదుగా విజయవాడ లో డాక్టరేట్ పట్టాను అందుకొన్నారు. జమున డాక్టరేట్ పట్టాను అందుకొన్న సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# అధికారులతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ విద్యాధికారులతో కలిసి సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి పాఠశాల లో భోజనం చేశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన భోజనం తో పాటు అన్ని వసతులతోకూడిన విద్య నేర్పించడం లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం,పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, మాజీ సర్పంచ్ మాజీ కౌన్సిలర్లు కొమిరెడ్డి లింగారెడ్డి, ఎర్రోళ్ల హనుమాన్లు, జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# అటవీ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ అధికారులతో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల అర్బన్ ఫారెస్ట్ అంబారిపేటలో నగర్ వన్ కార్యక్రమంలో భాగంగా రెండు కోట్లతో అర్బన్ ఫారెస్ట్ లో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.ఖర్చు కాగా మిగిలిన నిధులతో ప్రజలకు అవసరమైన సదుపాయాలు,టాయిలెట్లు, డస్ట్ బిన్‌లు, ప్లాస్టిక్ రహితంగా సూచించే బోర్డులు, పాదచారులకు అవసరమైన ట్రాక్, వాచ్ టవర్ పెయింటింగ్, తదితర అంశాలపై చర్చించారు. త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ వో రవి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, ఎఫ్ ఆర్ వో పద్మ రావు, డి ఆర్ వో శ్రీనివాస్,అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి నమూనాలు సేకరణపై రైతులకు అవగాహన

**సూర్య మల్యాల**



మండలంలోని మ్యాడం పెల్లి గ్రామంలో మట్టి ఆరోగ్య పత్రం (ఎస్ హెచ్ సి) పథకం కింద మట్టి నమూనాలు సేకరించడానికి శనివారం విస్తరణ అధికారి మంజుల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ప్రతి ఐదు ఎకరాలకు ఒక మట్టి నమూనా తీసుకోవడం జరుగుతుంది ఈ మట్టి నమూనాను ఎం ఎస్ టి ఎల్, హైదరాబాదు ల్యాబ్ నకు పంపడం జరుగుతుంది. ఈ మట్టి పరీక్ష చేయించడం వల్ల రైతుల పొలాల్లో నత్రజని, భాస్వరం పొటాషియం 16 రకాల సూక్ష్మ పోషకాలు ఎంత మోతాదు లో ఉన్నవి తెలుస్తుంది. కావున రైతులు తమ విధిగా తమ పొలం నందు మట్టి నమూనాను సేకరించడానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య మల్యాల**



మల్యాల మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బాసూజీ గంగారం ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను శనివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు ఆకుల నగేష్ తిరుపతి గౌడ్ రత్నాకర్ రెడ్డి భూమయ్య ఐలయ్య ఉన్నారు.

# ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలి

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్
## - కరీంనగర్ కమీషనరేట్‌కి 349 నూతన కానిస్టేబుళ్ల కేటాయింపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలన్నారు. తెలియని విషయాలని సీనియర్ల ద్వారా నేర్చుకోవాలన్నారు. ఇప్పుడు నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల తమ సర్వీస్‌లో ఉపయోగపడతాయని అన్నారు.కరీంనగర్ కమిషనరేట్ కి నూతనంగా భర్తీ అయిన 349 మంది సివిల్ కానిస్టేబుళ్ల పురుషులు- 150 మంది మహిళలు - 86 కాగా , ఏ ఆర్ కానిస్టేబుళ్ల పురుషులు- 95 మంది మహిళలు - 18 మంది కేటాయించబడ్డారని కరీంనగర్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. వారు విధుల్లో చేరేందుకు శనివారంనాడు కమిషనరేట్ లో హాజరయ్యారు.కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి పోలీస్ కమీషనర్ పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ ఎంత కష్టపడ్డారో, ధరించాక అంతే భాధ్యతగా వ్యవహరించాలన్నారు.క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు. నిజాయితీగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ట్రైనింగ్ లో వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయించామని పోలీస్ కమీషనర్ తెలిపారు. శనివారం సాయంత్రంలోగా విధిగా కేటాయించబడిన పోలీస్ స్టేషన్లలో విధుల్లో చేరాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, ఏ వో మునిరామయ్య, ఏసీపీలు శ్రీనివాస్, విజయకుమార్ ఆర్ ఐలు రజినీకాంత్, జానీమియా, కుమారస్వామి, శ్రీధర్ రెడ్డిలు మినిస్టీరియల్ సూపెరింటెండెంట్లు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అచీవర్స్ పాఠశాలలో ఘనంగా విద్యా వైభవం కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




స్థానిక కోతి రాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు ఈ దశలో నేర్చుకోవాల్సిన అంశాలపై విద్యా వైభవం పేరిట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ సి.హెచ్.పల్లవి సంయుక్తంగా జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తరగతి గదిలో అంకెలు, అక్షరాలు, పద్యాలు, కథలు ఏ రకంగా అభ్యసించారో ప్రదర్శించడం జరిగింది. ఇందులో విద్యార్థులు ప్రదర్శించిన బోనాల ఇతిగాధ, కాలాలు- రుతువులు, అక్షరాలు నేర్చుకునే పద్ధతి, రంగులు వాటి విశిష్టత తెలిపే పద్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యలో విద్యార్థుల అభ్యసన ఎంతో పటిష్టంగా ఉండాలని దాని ద్వారానే విద్యార్థులు ఉన్నత చదువులలో రాణించగలుగుతారని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రీ, ప్రైమరీ దశలో ప్రయోగాత్మక విద్యను అందించడం ద్వారా వారిలో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించ వచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్ .పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పారమిత పాఠశాల ఆధ్వర్యంలో టెడ్-టాక్ శిక్షణా తరగతులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




పారమిత విద్యాసంస్థలు,జిల్లా విద్యాశాఖకు మధ్య జరిగిన అవగాహన ఒప్పందం ను అనుసరించి ఈనెల 29, 30 వ తేదీలలో కరీంనగర్ జిల్లా లోని 14 మండలాల నుండి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన 40 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఉచిత వసతితో కూడిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా.ఇ.ప్రసాదరావు, టెడ్-ఎడ్ క్యూరేటర్ హన్మంతరావులు అంతర్జాతీయ వేదికలలో మాట్లాడడానికి కావల్సిన మెళుకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నలభై మంది విద్యార్థులు డిసెంబర్ 9వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారు. జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 20 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని వారికి వివిధ అంశాలపై తర్ఫీదు ను ఇచ్చి వారిని వచ్చే 2 సంవత్సరాలలో అంతర్జాతీయ టెడ్ వేదిక పై ప్రసంగింప చేయడం జరుగుతుందని టెడ్-ఎడ్ క్యూరేటర్ హన్మంతరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, టెడ్ ఎడ్ క్యూరేటర్ హన్మంతరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవ కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలి

## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

సేవ కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ ఐఎంఏ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం రక్త దాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐ ఎం ఏ నూతన కార్యవర్గం ఉత్సాహం గా సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయం అన్నారు. దూర ప్రాంతాల వారికి, పెద ప్రజలకు ఉచిత వైద్య సేవా కార్యక్రమాలతో అండగా నిలవాలని తెలిపారు. ఈ సందర్భంగా రక్త దాతలు,నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అధ్యక్షులు డా.హేమంత్,కార్యదర్శి డా.ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, డా.సుధీర్,డా.నాగరాజు,వైద్యులు,రక్త దాతలు,తదితరులు, పాల్గొన్నారు.

# ఎస్పీఎఫ్ లో ఆల్ రౌండర్ గా సుంకరి సంజయ్

## - మంత్రి శ్రీధర్ బాబు నుండి అవార్డు

**సూర్య, హుజురాబాద్**



సామాన్య కుటుంబంలో జన్మించి కన్నవారి కలలను నిజం చేస్తూ... క్రమశిక్షణతో కష్టించి సాధించిన పోలీసు ఉద్యోగంలోని ట్రైనింగ్ లో ఆల్ రౌండర్ గా నిలిచి మంత్రితో అవార్డు పొంది శభాష్ అనిపించుకున్నాడు సుంకరి సంజయ్. వివరాల్లోకి వెళితే.. హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన సుంకరి ఓదెలు - మణెమ్మలు పాలు పోస్తూ తమ పిల్లల్ని కష్టపడి చదివించుకున్నారు. ఒక్కగానొక్క కొడుకును పోలీసుగా చూడాలన్న వారి కోరికను తీర్చాలని సంకల్పంతో సంజయ్ కష్టపడి చదువుతో పాటు పోలీసు ఉద్యోగానికి సంబంధించిన ట్రైనింగ్ పొంది గత ప్రభుత్వ హయాంలో వేసిన నోటిఫికేషన్ ఆధారంగా సెలక్షన్ అయిన తర్వాత హైదరాబాద్ అమీన్ పూర్ లో పోలీస్ ట్రైనింగ్ పొందాడు. అక్కడ అన్ని విభాగాల్లో ఆల్ రౌండర్ గా ప్రతిభ కనబరచడంతో ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మంత్రి చేతుల మీదుగా తమ కుమారుడు అవార్డు అందుకోవడం పట్ల సంజయ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మల్లారెడ్డి విశ్వవిద్యాలయం విద్యార్థుల అవగాహన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో శనివారం మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మాట్లాడుతూ పిఆర్‌ఏ అనేది ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి సంస్థలచే సాంప్రదాయకంగా తీసుకున్న ప్రణాళిక, నిర్ణయాధికారం యొక్క పాత్రను లక్ష్య సమూహం, సమాజానికి బదిలీ చేసే ఒక వ్యాయామంగా పరిగణించబడుతుందని అన్నారు. ఇది కార్యకలాపాలు 3-5 రోజుల వరకు వర్క్‌షాప్‌లలో నిర్వహించబడతాయని, వర్క్‌షాప్ యొక్క ప్రణాళిక, సాధనాలను సులభతరం చేయడం అనేది కమ్యూనిటీ ఇన్‌సైడర్‌లు, బయటి వ్యక్తులు యొక్క మల్టీ డిసిప్లినరీ టీమ్‌లో జరుగుతుందని, ఇది సాధారణంగా లింగ సమతుల్యతతో ఉంటుందని అన్నారు. మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ రిచిత మాట్లాడుతూ పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పీఆర్‌ఏ) అనేది ఒక అంచనా, అభ్యాస విధానం, ఇది వారి పరిస్థితిని మార్చడానికి వారి స్వంత జీవన పరిస్థితులు, సమస్యలు, సామర్థ్యాలను విశ్లేషించడంలో చురుకైన పాత్రను స్వీకరించడానికి, స్థానిక ప్రజలను శక్తివంతం చేయడంపై దృష్టి పెడుతుందని అన్నారు. సమిష్టి చర్య ద్వారా మార్పులు సాధించబడాలని, సంబంధిత కార్యకలాపాలను అమలు చేయడానికి స్థానిక సంఘాలు బాధ్యతలు స్వీకరించడానికి ఆహ్వానించబడతాయని అన్నారు. పిఆర్‌ఏ యొక్క ప్రాథమిక ఉపయోగం సేవా రూపకల్పన, వాటాదారులకు జవాబుదారీతనం న్యాయవాద, అభ్యాస కార్యకలాపాల కోసం ప్రాథమికంగా వికేంద్రీకరణ సాధికారత సూత్రాలను కలిగి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు మేరీ, ప్రజ్ఞ శ్రీ, షారోన్, పద్మజా రెడ్డి, మానస, నీలిమ, విష్ణు యంగ్ ప్రొఫెషనల్ కెవికె, రైతులు సజ్జు పాషా, సుగుణమ్మ, రవీందర్, ఓదేలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతు పండుగ సంబరాలు

**సూర్య, ఇల్లందకుంట**



మండల కేంద్రంలోని రైతాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేసినందుకు శనివారం ఇల్లందకుంట రైతు వేదికలో రైతు పండుగ సంబరాల్లో పాల్గొనడానికి వచ్చిన రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా పలు సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకి శనివారం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు స్వీట్లు పంపిణీ చేసుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆనాడు వైఎస్సార్ ఈనాడు సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తుల్ని చేశారని కొనియాడారు. అదేవిధంగా రైతు పండించిన పంటను త్వరగా కొనుగోలు చేసి,రైతు ఖాతాలో నగదు జమ చేసి రైతు పండించిన సన్న వడ్లకు ప్రతి క్వింటకు 500 రూపాయలు బోనస్ ఇచ్చి మాట నిలుపుకుంటున్నారన్నారు. కొన్ని రోజులలో 2 లక్షలకు పై బడిన వారికి కూడా రుణమాఫీ చేయాలని ఆశీస్తూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇల్లందకుంట రైతాంగం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణ, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,పెద్ది కుమార్,గుడెపు ఓదెలు, గోపాల్ రెడ్డి,అరె రమేష్ రెడ్డి, బొమ్మిడి సతీష్ గౌడ్,మడెడ్ల రమేష్,తిరుపతి రెడ్డి, మల్లా రెడ్డి,రాజిరెడ్డి,పరమేష్, డాంసాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 2న కాట్రపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్**

గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఉచితంగా నేత్ర సమస్యలను తొలగించాలని ఉద్దేశంతో ఈనెల 2వ తేదీ సోమవారం హుజురాబాద్ మండలం కాట్రపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం శిబిరం ఏర్పాటు చేసినట్లు జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాట్రపల్లి గ్రామంతో పాటు ఇతర గ్రామాలకు చెందిన వారు సైతం నేత్ర వైద్య శిబిరంలో ఉచిత చికిత్సలు చేయించుకోవచ్చని, హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి హైదరాబాద్ లో శస్త్ర చికిత్సలు జరిపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

